నవతెలంగాణ మహబూబ్‌నగర్
1
గురువారం 6 ఏప్రిల్ 2023

రూ. 1.50 లక్షలు విరాళం అందజేత..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని ఉబ్బల గట్టు తండలో నూతనంగా నిర్మిస్తున్న ఏలియా సాథ్ దేవాలయ నిర్మాణం కోసం గతంలో ఇచ్చిన హామీ మేరకు మొదటి విడత గారూ.1,50 లక్షలు ల చెక్కును ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ శ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశానుసారం సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి బుధవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఇచ్చిన హామీలను తూ. చా తప్పకుండా నెరవేరుస్తున్నటువంటి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవలను గిరిజన తండాల ప్రజలు ఎప్పటికి మరువరని అయన పేర్కొన్నారు. మౌళిక సదుపాయాల కోసం ఎంతో కృషి చేస్తున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నాయక్, ఎన్టీఆర్, దేవీలాల్, బాషా, ఫౌం డేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాగేంద్రుడు



నారాయణపేట టౌన్: పేట జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా నాగేంద్రుడు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పేట ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లను మర్యాదపూర్వ కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. అనంతరం ఎస్పీ మాటాడుతూ.. నూతన అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడేందుకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అదనపు ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆర్ఐ డేవిడ్ విజయకుమార్, కృష్ణయ్య, ఆర్ఎస్ఐలు ఇందిరా, శివశంకర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు అగ్నిపరీక్ష

- లీకేజీల ఒత్తిడికి గురవుతున్న విద్యార్థిలోకం
- టీఎస్‌పీఎస్‌సీ, 'పది' పరీక్ష పత్రాల లీకేజీలు
- ఆందోళనలో విద్యార్థులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పదో తరగతి పరీక్షలో ఉత్తర్ణత సాధించడానికి విద్యార్థులు పూర్తిస్థాయి కసరత్తు చేశారు. పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలన్న లక్ష్యంతో సిద్ధమైయ్యారు. కొంత మంది వందకు వంద మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేశారు. పరీక్షల నిర్వహణ తీరుచూస్తుంటే.. వి ద్యార్థులలో ఆందోళన మొదలైంది. మొన్న టీఎస్‌పీఎస్ పరీక్షా పత్రాల లీకులు జరగాయి. మన మహబూబ్‌నగర్ జిల్లాలో మూలాలు ఉండటం విద్యార్థులకు మరింత ఒత్తడి కి గురి చేసింది. అధికారుల నిర్వహణ లోపంతో లక్షలాది విద్యార్థుల భవిష్యత్‌పై నీలి నీడలు కమ్ముకున్నాయి.

మొన్న జరిగిన టీఎస్‌పీఎస్‌సీ పరీక్షాపత్రాల లీకేజీకి ప్రధాన కారణం మహబూబ్‌నగర్ కావడం సూత్రదారుల్లో మన జిల్లాకు చెందిన వారు ఉండటం మరింత ఆందోళన కల్గించే విషయం. లీకేజీ సూత్రదారులతోపాటు వంద మార్కులకుపై వచ్చిన వారు సైతం మహబూ బ్‌నగర్ జిల్లాలో ఉండటం వారిని అధికారులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల్లో అందోళన మరింత పెరిగింది. ఇప్పుడు పది పరీక్షల్లో సైతం ప్రశ్నపత్రాలు లీకులుకావడం విద్యార్థులను మరింత కుంగదీస్తోంది. అది మన సమీప జిల్లా వికారబాద్‌లోనే జరగడంతో ఉమ్మడి జిల్లా ప్రజల ను కుంగదిస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో 12829మంది విద్యార్థులు పది పరీక్షలు రాస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 10650, నారాయణపేట జిల్లాలో 7616, వనపర్తి జిల్లాలో 7113, గద్వాల జిల్లాలో 7370మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. మొత్తం 246 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

సౌకర్యాలు నిల్..

ఉమ్మడి జిల్లాలో పదిపరీక్షలు నిర్వహించే సమయంలో అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదన్న విమర్శలు వస్తు న్నాయి. పటిష్టమైన చర్యలు తీసుకుంటే పేపర్లు ఎలా లీకవు తాయని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల వద్ద మౌళిక వసతులు ఏర్పాటు చేయలేదు. తాగునీరు, వెలుతురుతోపాటు ప్రాథమిక చికిత్స చేయడానికి ఏర్పాట్లు చేయలేదు. రెండు మూడేళ్లగా ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పుడు కొత్తగా లీకేజీల పర్వం మొదలైంది. ఇప్పటికైనా ప్రభుత్వం పరీక్షల నిర్వహణ విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

ఒత్తడిలో విద్యార్థి లోకం..

లోపబూయిష్టంగా పరీక్షల నిర్వహణ ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఒత్తడికి గురవుతున్నారు. ముఖ్యంగా ఏడాదిపాటు కష్టపడి చదివిన వారు లీకేజీతో నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో జరుగతున్న విద్యా రంగ పరిణామాల విషయంలో అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటన చేయలేదు. విద్యార్థుల మానసిక ఒత్తడి నివారణకోసం చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇటువంటి పరిణాలు ఆగకపోతే పది ఫలితాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. చదివిన వారు గాకుండా చీటీలు రాసేవారు అధిక మార్కులు సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి పరిణామాలను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉంది.

విద్యార్థులు ఒత్తడికి గురికాకుండా చూడాలి

వరుస లీకేజీలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టీఎస్‌పీఎస్‌సీ పేపరు లేకేజి మూలాలు మన జిల్లాలోనే ఉన్నాయి. పది పత్రాలు లీకేజీ సైతం మన పక్క జిల్లా వికారాబాద్‌లో జరగడం దాన్ని ప్రభావం మన జిల్లాపై పడుతోంది. అందుకే వి ద్యార్థులు ఒత్తడికి గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కమ్మరి ప్రశాంత్, మహబూబ్‌నగర్



ట్యాంక్ బండ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్: జిల్లా కేంద్రంలో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు, సస్పెన్షన్ బ్రిడ్జి, ఐలాండ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ట్యాంక్ బండ్ పనులను కలెక్టర్ రవినాయక్, ఎస్పీ కె నరసింహలతో కలిసి తనిఖీ చేశారు. ఐలాం డ్‌ను గట్టి మొరం, మట్టితో నింపాలని, వర్షంవస్తే పనులు నిలిచిపోతాయని అందుకే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కాంట్రాక్టర్ దామోదర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడుతూ పనులను వేగవంతం చేసేందుకు ఎక్కువ యంత్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తీసే కార్యక మాన్నిసైతం వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. 15రోజులు ఇక్కడే ఉండి ప నులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకో వాల్సిందిగా ఆయన ఆదేశించారు. ట్యాంక్‌బండ్ పెద్ద చెరువులోకి పాలమూ రు-రంగారెడ్డి ఎత్తిపో తల పథకం నీటితో నింపేందుకు అబ్దుల్ ఖాదర్ దర్గా వైపు నుండి, జడ్చర్ల వైపు నుంచి వచ్చే పైప్లైన్లు ముందే సిద్ధం చేసుకోవాలన్నారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో సమావేశమైన జెడ్పీటీసీలు

మహబూబ్ నగర్ జిల్లా జెడ్పీటీసీలు బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్‌తో సమావేశమయ్యారు. వేసవి ప్రారంభమైన తరుణంలో ఎన్ఆర్ ఈజీఎస్ పనులు, తాగునీరు, ధాన్యం కొనుగోళ్ల తదితర అంశాలకు సంబం ధించి జెడ్పీటీసీలు మంత్రికి విన్నవించారు. గ్రామాల్లో చిన్న సమస్య లేకుండా చూస్తామని ఈ సందర్భంగా మంత్రి వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య సహ జెడ్పీటీసీ సభ్యులు ఉన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్ బలగం

- విపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



తిమ్మాజీపేట : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాలలో చర్చ పెట్టాలని ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి పథకాలపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ కవి గాయకులు సీఎం సల హాదారుడు దేశపతి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో హిడెన్ ఆఫ్ గార్డెన్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్సీలు దేశభక్తి శ్రీనివాస్ పట్నం మహేందర్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డితోపాటు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు పార్టీకార్యకర్తలు సభవరకు భారీ ర్యాలీగా నడుచుకుంటూ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ వారు సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టో సంబంధంలేకుండా సీఎం కేసీఆర్ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆసరా పింఛన్లు భారీగా పెంచిందని ఎవరు అడగని రైతుబంధు రైతు బీమా ఇలా ఎన్నో పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. పేద బడుగు వర్గాల అభివృద్ధికోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు మహేందర్ నాథ్ నడయాడినగడ్డ నాగర్ కర్నూల్ అన్నారు. అసలైన సమస్యలు మాట్లాడకుండా బీజేపీ నాయకులు ఇతర సమస్యలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంలేదని కృష్ణ జలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా తాత్సారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కార్యకర్తలే నా బలగం అని కార్యకర్తలకు కష్టం వస్తే నేను కాపాడుకుంటా మీ ఇంటిలో తండ్రిగా పెద్దన్నగా తమ్ముడిగా మీ వెంట ఉంటాం మీరు లేకుంటే నేను లేను పార్టీ లేదు తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల వారిగా భరోసా కల్పించేందుకు ఎన్నో పథకాలు అమల్లోకి తెచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పల్లెలు పట్టణాల్లో ఎంతో మార్పు వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే సతీమణి మర్రి జమున రాష్ట్ర కార్యదర్శి బైకానీ శ్రీని వాస్ యాదవ్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ లీలా వతి, రైతుబంధు అధ్యక్షుడు వెంకటస్వామి, విండోఉపాధ్యక్షుడు రాందేవ్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఇబ్రహీం, మాజీ ఎంపీపీ జయలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్లు హుసేని పాల్గొన్నారు.

సెక్యులర్ విధానాలను కాపాడాలి

- బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహ్మద్



మహబూబ్ నగర్: భారత రాజ్యాంగం సెక్యులర్ విధానాలను కాపాడాలని, శాంతి సామరస్యంతోనే భారత సమాజానికి ఉత్తమ మనుగడ సాధ్యమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ అభిప్రాయపడ్డారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ముస్లిం మైనారిటీలపై మూకదాడులు జరుగుతున్నాయని, ఈ సంఘట నలను మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. దేశంలో ఎవరికి నచ్చిన మతం వారు స్వీకరించవచ్చని భారత రాజ్యాంగం స్పష్టం చేస్తున్నదని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని 25, 26, 27, 28 ఆర్టికల్స్ మత స్వాతంత్ర్యాన్ని తెలియజేస్తున్నాయని తెలిపారు. మరికొందరు ముస్లిం సమాజంపై దాడులు ప్రేరేపించేలా ఉపన్యాసాలు చేయడం సరికాదని హితవు పలికారు. శాంతియుత సమాజం కోసం పరితపించిన మహనీయుల ఆశయాలను గుర్తు చేసుకోవాలని కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



నవతెలంగాణ- వెల్దండ

క్రీడాకారులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని క్రీడలలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దాపుర్ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలోలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం వరప్రసాద్ రెడ్డి ప్రారం భించారు. క్రీడాకారులకు క్రీడా కిట్లు అందజేసి అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమ మన్నారు. ఓడిపోయిన వారు కృంగిపోకుండా మరింత శిక్షణ పొంది రాణిం చాలని అన్నారు. అంతకు ముందు గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జయంత్ రెడ్డి, సురేష్ రెడ్డి, యాదగిరి, సుఖ జీవన్ రెడ్డి తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులతో రాజకీయం చేస్తున్న బీజేపీ

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ- కొల్లాపూర్

పదోతరగతి విద్యార్థుల జీవితాలతో రాజకీయం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. బుధవారం కెఎల్ఐ గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్‌తో పోటీ పడ లేక విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని బీజేపీ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పే సమయం దగ్గర పడుతుందన్నారు. బీజేపీ బండి సంజయ్ అధికార ఆకాంక్షతో కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో కేసీఆర్ ప్రభుత్వం ముందుకెళ్తుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలన్న ధోరణి దుర్బుద్ధితో బీజేపీ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. పేపర్‌లీక్ విషయంలో బండి సంజయ్‌ని పార్లమెంట్ సభ్యుడిగా తొలగివ్వాలని కఠినమైన కేసులు నమోదు చేయాలని వివరించారు. అదేవిధంగా కొల్లాపూర్ అభివృద్ధిలో భాగంగా దీర్ఘకాలిక సమస్యతో ప్రజలు రైతులు బాధపడుతున్న మండల పరిధిలోని యన్మన్‌బెట్లలో వీర నాయిని చెరువు సుమారు ఐదువేల ఎకరాల ఆకట్టుకు తాగునీరు అందిం చేందుకు లింకు కెనాల్‌కు సీఎంకేసీఆర్ ఆమోదం తెలిపారని ఎమ్మెల్యే బీరం తెలియజేశారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ కిషన్‌నాయక్ సింగిల్ విండో చైర్మన్ పి కృష్ణయ్య హస్పిటల్ చైర్మన్ కె జములయ్య, ముచ్చర్ల రామచందర్ యాదవ్, మండల అధ్యక్షడు గణేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దాం

- మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పుకోసం పాటుపడాలని మంత్రి డాక్టర్ వీ. శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో జగ్జీవన్‌రాం విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రిజర్వేషన్ ద్వారా రాజ్యాంగ హక్కులు పొందిన ప్రతి ఒక్కరూ సమా జంలో పీడిత వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానంగా ఉండేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి చేశారని, సమాజం జాగృతి అయినప్పుడే, ఐక్యమైనప్పుడే ఇది సాధ్యమవుతాయని, రాజకీయాలకు అతీతంగా సమాజంలో మార్పుకోసం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలోని బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి. రవినాయక్, ఎస్పీ కే. నరసింహ, అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి పాండు, మున్సిపల్ చైర్మన్ కే సీ నరసింహులు, జిల్లా గొర్రె కాపురుల సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూధన్‌రెడ్డి, టీపీసీసీ ఉపా ధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, సంజీవ్ ముదిరాజ్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి. వసంత రాఘవేందర్ రాజు, మాజీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి. అనిత మధుసూధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జహీర్ అక్తర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, లక్ష్మీ నారాయణ, ప్రచార కార్యదర్శి బెన్హర్, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబుజగ్జీవన్‌రాం అందరికీ ఆదర్శ ప్రాయుడని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక మంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య మున్సిపల్ చైర్‌పర్సన్ దోరే పల్లి లక్ష్మీరవీందర్, కుల సంఘాల నాయకులు కొంగల్ నాగరాజు, టైగర్ జంగయ్య, దగ్గుల బాలరాజ్, మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: భారతదేశంలో దళిత వర్గాల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ అన్నివర్గాలను అభివృద్ధి కోసం కృషిచేసిన జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివని అంబేద్కర్ సంఘం జిల్లా నాయకు లు బాలయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులుగౌస్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు బుచ్చయ్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దానియేలు, వెంకటయ్య, నాయకులు దేవయ్య, వెంకటయ్య, సుకుకుమార్, శ్రీనివాసులు, పర్వతాలు, జైపాల్‌రెడ్డి, ప్రతాప్, భాస్కర్‌గౌడ్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గండీడ్

మండల కేంద్రంలో బుధవారం బాబు జగ్జీవన్‌రాం జయంతిని నిర్వ హించారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహారావు, పీటీ రాము లు అడ్వకేట్ మాట్లాడుతూ.. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడుచుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బాలయ్య, సర్పంచ్ జితేందర్‌రెడ్డి, కొమిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆశన్న, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పవన్‌కుమార్, మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, కుందేటి అన్నయ్య, మొగులయ్యగౌడ్, జనార్దన్‌రెడ్డి, సురేష్, నాగేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్‌లో..



జడ్చర్లలో..



మిడ్జిల్‌లో..



గండీడ్‌లో..

పండుగలు సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయి

- వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పండుగలు సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయని తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముస్లింలకు పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ అవతరించినది రమదాన్ మాసంలో అని అందుకే ఈ పండుగకు అతి ప్రాముఖ్యత నెలకొందన్నారు. రంజాన్ పండుగను ఈదుల్ ఉల్ ఫితర్ అని పిలుస్తారని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు జరుపుతారన్నారు. ఈ మాసంలో దానధర్మాలు చేస్తుంటారని తెలిపారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమైన మన జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహం చేస్తూన్నాయన్నారు. పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుందని ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం అదే హితన్ని మానవాళికి అందిస్తున్నదని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హజ రవుతున్నారన్నారు. ప్రతి మైనార్టీ జర్నలిస్ట్ సోదరుడు తప్పక పాల్గొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో-శాధికారి వేణు గోపాల్‌గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు శ్యామల్ సుందర్, బాలరాజ్, రమాకాంత్‌రెడ్డి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ

కందనూలు: శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా జనరల్ ఆస్పత్రిలో అన్నదానం చేపట్టారు. అదేవిధంగా బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆలయ అధ్యక్షుడు కందూరు తిరుపతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ, డాక్టర్ సాత్విక రెడ్డి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి గుడి ప్రధాన అర్చకులు జీఎం విజయ్ కుమార్ శాస్త్రి, అధ్యక్షులు కందూరు తిరుపతయ్య, యాదగిరిరావు , గాజుల యాదగిరి, అనిల్, సునీల్, రెడ్డిరామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



రాజాపూర్: మండలంలోని కుత్నేపల్లి గ్రామనికి చెందిన రాఘపల్లి నాగమ్మ (65) అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందారు. ఈ విషయన్ని తెలుసు కున్న పార్టీ యువనేత చించోడ్ అభిమాన్యురెడ్డికి తెలియజేయడంతో వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా రూ. 5వేలు బాధిత కుటుంబానికి యువసేన సభ్యుల ద్వారా అందించారు. అదేవిధంగా మండలంలోని ముదిరెడ్డిపల్లి పంచాయతీలోని నందిగామ గ్రామానికి చెందిన కప్పెర చెంచలమ్మ(74) అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా పార్టీ యువ నేత చించోడ్ అభిమాన్యురెడ్డి రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్యానాయక్, డిప్యూటీ సర్పంచ్‌కాశన్న, టీఆర్ఎస్ అధ్యక్షుడు దేవావత్ రమేష్, ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, రూప్సింగ్, కో- ఆప్షన్ నెంబర్ లక్ష్మణ్‌నాయక్, సుధాకర్, సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ టి- సేవ్‌లో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు

మహబూబ్‌నగర్ : హైదరాబాద్ (లోటస్ పాండ్) వైఎస్ఆర్ తెలంగాణ ఆధ్వర్యంలో బుధ వారం నిర్వ హించిన టి- సేవ్ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం కో- ఆర్డినేటర్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తెచ్చు కుంది నీరు, నిధులు నియామకాల కోసమన్నారు. కానీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామ కాలను మర్చిపోయిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటికో ఉద్యోగం అంటూ యువతను మోసం చేశారని విమర్శించారు. కేవలం తన కుటుంబ సభ్యులకు కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా వివిధ నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభానికి సిద్ధం చేయండి : మంత్రి

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్పీ కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న నూతన ఎస్పీ కార్యాలయాన్ని మంత్రి బుధవారం సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును ఎస్పీ, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మిగిలిపోయిన పనులన్నీ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం ప్రారంభించి వినియోగంలోకి తెచ్చామని, ప్రజలకు, పాలనకు ఇబ్బంది లేకుండా నూతన కార్యాలయాలను సిద్ధం చేసి ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పెండింగ్ పనులు ఏమైనా ఉంటే అవసరమైన చర్యలు చేపట్టాలని, తుది దశ పనులను వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టరును ఆదేశించారు. మంత్రి వెంట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితమూర్తి, ఏ. యస్. పి. షాకైర్ హుస్సేన్ డి. యస్. పి. ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ ధర్నాలో నాయకులు



వీపనగండ్ల : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చలోఢిల్లీ కార్యక్రమానికి ప్రజాసంఘాలు పిలుపునిచ్చారు. బుధవారం చలో ఢిల్లీ ధర్నాలో తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అంజ నే యులు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర చారి , ఉపాధ్యక్షులు ఎండీ మహబూబ్ పాషా, వీపనగండ్ల ఉమ్మడి మండలంలోని గోవర్ధనగిరి, పెద్దదగడ ప్రజా సంఘాల నాయకులు పడిగన్న , కృష్ణయ్య, దర్గా స్వామి , పరమేశ్, శ్రీనివాసులు, భాను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకాన్ని దూరం చేసేందుకు కుట్ర

- జిల్లా కార్యదర్శి అబ్రహం



వనపర్తి : కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు దూరం చేసే కుట్ర చేస్తోందని, దీన్ని తిప్పికొట్టేందుకు కూలీలు ఐక్యంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అబ్రహం పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో ఏప్రిల్12న రేవల్లి మండల కంద్రంలో జరగ నున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటంతోనే ఈపథకం వచ్చిందన్నారు. కేంద్రం ఏటా బడ్జెట్లో నిధులు తగ్గిస్తున్నదని,రూ. 90 వేల కోట్లు ఉన్న బడ్జెట్‌ను తాజా బడ్జె ట్లో రూ.60 వేల కోట్లకు తగ్గించి ందని పేర్కొన్నారు. దేశమంతా ఒకే కూలి విధానం కాకుండా రాష్ట్రానికో తీరుగా అమలు చేస్తున్నదని విమర్శించారు. హర్యానాలో రూ. 357 కూలి ఉండగా కేరళలో రూ.333, తెలంగాణలో రూ. 272 కూలి చెల్లిస్తున్నా రన్నారు. వ్యవసాయ పనులకు వెళ్తే రైతులు రోజుకు రూ. 300 నుంచి రూ. 700 వరకు కూలి చెల్లిస్తున్నారని, ఉపాధి హామీకి రూ.272లు చెల్లి స్తుండటం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కూలి రోజుకు రూ.600లు చెల్లించాలని, 200 రోజులు పాటు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు, సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జిల్లా మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ, జిల్లా కార్యదర్శి విజయరాములు పాల్గొంటారని తెలిపారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పీ.కళావతమ్మ , రమేష్ ,బాలరాజు , సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



నవతెలంగాణ - వనపర్తి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీహరి కుటుంబానికి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింరాష్ట్రగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎక్స్ గ్రేషియా చెక్కును బుధవారం అందజేశారు. బుద్దారం గ్రామానికి చెందిన తోళ్ల శ్రీహరి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబసభ్యులు మత్స్యశాఖకు ఎక్స్ గ్రేసియా కోసం అభ్యర్థన పెట్టుకున్నారు. మత్స్య శాఖ పారిశ్రామిక సహకార సంఘంలో శ్రీహరి సభ్యుడిగా ఉండటంతో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన శ్రీహరికి మత్స్య శాఖ ద్వారా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ చెక్కును వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీహరి తండ్రి వెంకటయ్యకు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలోమత్యశాఖ జిల్లా అధికారి ఎస్.ఎ. రెహ మాన్, మండల అధ్యక్షుడు కోదండం, జెడ్పీటీసీ మందా భార్గవి కోటీశ్వర్ రెడ్డి రైతు సమన్వయ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎస్. శ్రావణ్‌కుమార్,బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బిళ్ల కంటి రాజు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మత్యశాఖ గ్రామ సంఘం అధ్యక్షుడు ఏషమోని శేఖర్, మద్దిలేటి, రవి, మత్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అమరచింత వాసికి సాహితీ పురస్కారం



ఆత్మకూరు : అమరచింత పట్టణానికి చెందిన డాక్టర్ తిరుమలేష్‌కు కందూరు బుచ్చమ్మ బుచ్చారెడ్డి స్మరక సాహితీ పురస్కారాన్ని ఎంపికైన జీవన మొగ్గలు పుస్తకానికి ఎంపికయ్యారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవై ఎస్ ఫంక్షన్ హాల్‌లో స్మారక సాహిత్య పురస్కారం 2023 ను వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందూరు నారాయణరెడ్డి, విశ్రాంత భాషాఉపా ధ్యాయుల సమక్షంలో మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకు న్నందు కు చాలా సంతోషంగా ఉందన్నారు.పురస్కారాలు నిర్వహణ సాహి త్య కళావేదిక అధ్యక్షులు బైరోజి చంద్రశేఖర్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ఆత్మకూరు : ఆత్మకూరు పరిధిలోని గుంటిపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శివాల యం నిర్మాణా నికి సర్పంచ్ సుజాత ప్రసాద్ భూమి పూజ చే శారు. కార్యక్ర మంలో గ్రామస్తులు నడిమేటి మల్ల కంటి, డీ. రాములు ఎస్ బండలన్న ,డైరెక్టర్ ఆంజనే యులు బొంబాయి బాబు , వార్డ్ మెంబర్ రవి, ఎల్లన్న, పరశురాం , మాసన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కొళాయి ప్రారంభం



పెబ్బేరు : స్థానిక మున్సిపల్ పరిధిలోని 8,9వ వార్డులలో గత కొన్ని సంవత్సరాలుగా నీటికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ చైర్ పర్సన్ సహకారంతో వార్డు ప్రజల దాహార్తిని తీర్చడానికి కొత్తగా బోర్లు వేసి నీటిఎద్దడిని తీర్చారు. వీటికి నల్లాలు బిగించి మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ చేతుల మీ దుగా పూజ చేసి ప్రారం భించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తాము నీటికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని నీటి సమస్యను తీర్చిన మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలోమున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, స్థానిక కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపిబాబు , మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ముస్తాక్, పట్టణ యువనాయకులు మేకలఎల్లయ్య, వెంకట్రా ములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణానికి పాటుపడాలి

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ - వనపర్తి

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి ఉత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఐ.డీ. ఓ. సీ. కార్యాలయంలో జ్యోతిని వెలిగించి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. దూరదృష్టితో ఆనాడే జగ్జీవన్ రామ్ రైతు ప్రయోజన పనులు చేశారన్నారు. 1946లో కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన సమయంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని అన్నారు. బాబు జగజీవన్ సస్య విప్లవం చేశారన్నారు. జెడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను పాటించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువగా అవార్డులు రావడం పట్ల ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ మహ నీయులను మనం అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. నేటికీ రిజర్వేషన్ల ప్రకారంగానే.. పథకాలు అమలవుతు న్నాయని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో అనేక పథకాలు అమలులో ఉన్నాయని ప్రతి పేదవారికీ చేరతాయని తెలిపారు. ఎస్పీ రక్షిత కే మూర్తి మాట్లాడుతూ దేశ సేవ చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. బాబు జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. వ్యవసాయపరంగా జగ్జీవన్‌రామ్ గ్రీన్ రెవల్యూషన్ తీసుకువచ్చారని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్, వాకిటి శ్రీధర్, జడ్. పి. వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్, ఎస్ సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి నూషిత,పాటు ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, వెంకట్ రాములు, ఎర్రవల్లి భాస్కర్, కోళ్ల వెంకటేష్, ప్రజాప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో

తెలంగాణ రాష్ట ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి ఎంతో సేవ చేశారని, సంఘసంస్కర్త అని, సామాజిక లక్ష్యంతో దళిత బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రవిప్రసాద్ గౌడ్, డి, కృష్ణయ్య, ఉపాధ్యక్షురాలు కే .జ్యోతి నాయకులు రామ్ గౌడ్,బి. వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, లక్ష్మణ్ గౌడ్.అశ్విని, లక్ష్మణ్ నాయక్, హన్మంతు, ఎ. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ 116 వ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షులు బీ.రాములు బాబు జగ్జీవన్‌రామ్‌చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీ గౌస్, ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నందిమల్ల రమేష్, టీడీపీ నాయకులు ఆవుల శ్రీనివాసులు, చింతకుంట దాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండలాల్లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ కళాశాల ముందు పట్టణం దగ్గర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆత్మకూరు పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు మాల మహానాడు నాయకులు పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నందు పాలకవర్గం చిత్రపటానికి పూలను వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల తాసిల్దార్ కార్యాలయం మరియు ఏం.వి.రామన్ పాఠశాల యందు పాఠశాల చైర్మన్, సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు సంఘసంస్కర్త భారత మాజీ ప్రధాని సేవలు మరువ రానివని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు, మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, గాడి కృష్ణమూర్తి ,దళిత సంఘ నాయకులు జానకి



రాముడు, పాపారాయుడు, అజపాగ లక్ష్మణ్, బాలమన్యం, కురుమూర్తి, కిషోర్ ,అంబేద్కర్ సంఘ సభ్యులు , మాల సంఘం నాయకులు రఘు, కురుమూర్తి పాల్గొన్నారు.

కేవీపీఎస్ బైక్ ర్యాలీ..

బాబు జగ్జీవన్‌రామ్ 116 జయంతి సందర్భంగా అమరచింతలో కేవీపీఎస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి అనంతరం బైక్ ర్యాలీని శ్యాసుందర్,అజయ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు జగ్జీవన్‌రామ్ జయంతి, 11న జ్యోతిరావు పూలే జయంతి ,14న అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి ఆకాంక్షలను అనుగుణంగా కేవీపీఎస్ పనిచేస్తుందని వారి ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. బుధవారం అమరచింత పట్టణంతో పాటు ధర్మపురం,ఆర్ఆర్ సెంటర్, కృష్ణంపల్లి , నందిమల్ల, సింగంపేట, మూలమల్ల, ఖానాపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం వనపర్తిలో వందలాది మందితో బైక్ ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ పాలకవర్గం, టీఆర్ఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్‌మంగమ్మ నాగభూషణం, మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నర్సింలుగౌడ్, కేవీపీఎస్ జిల్లా నాయకులు భక్తరాజు, అరుణ్, శాంతన్న , మండలనాయకులు రవి, దిలీప్ , లక్ష్మన్న, రాజు పాల్గొన్నారు.

పెబ్బేరు : స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో భాగంగా పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌మాట్లాడుతూ కులరహితసమాజం, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగంచేసిన గొప్ప నాయకుడు జగ్జీవన్‌రామ్ అని అన్నారు.దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత అని ఆయన కొనియాడారు.జగ్జీవన్‌రామ్ వంటి మహ నీయుల ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేస్తుంది అని ఆయన గుర్తు చేశారు. సామాజిక, ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు ,కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్,చిన్న ఎల్లారెడ్డి,, గోపిబాబు ,పట్టణ నాయకులు మేకల ఎల్లయ్య ,వెంకట్రాములు, సత్యనారాయణ, శివశంకర్ , మేనేజర్ గణేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : భారత తొలి ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను కొత్తకోటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. మున్సిపల్ కార్యాల యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయమ్మ కౌన్సిలర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండలకేంద్రంలో గ్రామపంచాయతీలో స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి సర్పంచ్ నరసింహారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్‌గౌడ్ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ..

వనపర్తి రూరల్ : బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ మా ట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త అన్నారు. యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో డీసీఆర్బీ సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, ఫింగర్ ప్రింట్ బ్యూరో సిబ్బంది, కమ్యూనికేషన్ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.













రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..



వీపనగండ్ల : రాజ్యాంగాన్ని కాపాడదాం.. మనువాదాన్ని తిప్పికొడదామని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డీ. రాధాకృష్ణ అన్నారు. మహనీయుల జయంతుల సందర్భంగా వారి ఆశయాల ప్రచారంకోసం కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సందేశ్ బైక్ ర్యాలీని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో అంటరానితనం కులవ్యవస్థ ఉండకూడదని, ఆర్థిక సమానత్వం ఉండాలని, కుల వివక్షత రూపుమాపడానికి మహనీయులు జగ్జీవన్‌రాం, జ్యోతిరావు పూలే , అంబేద్కర్ పోరాటాలు చేశారని తెలిపారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తిని దెబ్బతీస్తూ జంగం లో ఉన్న హక్కులను హరించి రాజ్యాంగాన్ని మార్చాలని మనువాదులు కుట్ర చేస్తున్నారన్నారు రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను కాపాడుకోవాలని వివక్షత పైన పోరాటం పోరాటం చేసే ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అంతకుముందు డాక్టర్ బాబు జగజీవన్ రావుకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ సహాయ కార్యదర్శి మురళీధర్ మండల అధ్యక్షులు మీసాల శరత్ నాయకులు రాముడు వెంకటేష్ రఘు నాగేష్ విజయ్ పవన్ రాము రామకృష్ణ నవీన్ చంద్రయ్య నరసింహ రంజిత్ కుమార్ కృష్ణయ్య రవి చంద్రయ్య రాముడు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లపై .. అభ్యంతరాలుంటే తెలుపాలి

వనపర్తి రూరల్ : డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని వనపర్తి తాహసీల్దార్ రాజేంద్రగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వనపర్తి మునిసిపాలిటీ పరిధిలోని 543 డబుల్ బెడ్‌రూంలు నిర్మించినట్లు పేర్కొన్నారు. అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. విచారణ చేపట్టినట్లు తెలిపారు. అర్హులు, అనర్హుల జాబితాను 5.4.2023 నుంచి వనపర్తి మునిసిపల్ పరిధిలోని వార్డులలో, వనపర్తిలోని తాహసీల్దార్ కార్యాలయం,జిల్లా కలెక్టర్ కార్యాలయం,మున్సిపల్ కార్యా లయం, ఆర్డీఓ కార్యాలయంలో జాబితాలను ప్రదర్శిం చి నట్లు వివరించారు. ఈ జాబితాలో ఉన్న పేర్లపై ఎవ రికైనా ఎలాంటి అభ్యంతరాలున్నా 10.4.2023 సాయం త్రం 5గంటల వరకు తాహసీల్దార్ కార్యాలయం వద్ద ఏ ర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో అభ్యంతరాలను సమర్పించాలని సూచించారు.అర్హులైన లబ్దిదారుల జాబి తాలో ఎవరైనా దివ్యాంగులు ఉన్నచో వారు సదరం సర్టిఫి కేట్లను ఈ కౌంటర్లు సమర్పించాలన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ

ఆత్మకూరు : రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు పట్టణంలో ముఖ్యకార్యకర్తల సమావేశం లో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భు త్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రీయింబర్స్మెంట్ విడుదల చేయా లని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తానని హామీని విస్మరించి ందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధి కారంలో ఉన్నప్పుడు రూ.450లు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు రూ.1150లకు పెరిగిందని అన్నారు. నిత్యావసర ధరలు పెంచి పేదవారిని మరింత పేదలుగా తయారు చేస్తుందని మండి పడ్డారు. బస్సు చార్జీలు పెంచడం తో చాలా మంది విద్యార్థులు, యువత ,ప్రజలు ఇబ్బంది పడుతున్న ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను యువత, విద్యార్థులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

గ్రామస్తులకు అందుబాటులో ఉండాలి : డాక్టర్ రాజశేఖర్

వీపనగండ్ల : గ్రామాలలో ప్రజలకు ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి సేవలందించాలని డాక్టర్ రాజశేఖర్ అన్నారు మండల కేంద్రంలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఆశా డే రివ్యు సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజ లకు వడదెబ్బకు గురికాకుండా ముందస్తుగా గ్లూకోస్ ప్యాకెట్స్ ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేయాలన్నారు. బీపీ, షుగర్ ఉన్న వాళ్లకు మందులు పంపిణీ చేయాలని అన్నారు.వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ సేవలు మరువలేనివి : మున్సిపల్ చైర్మన్

కొత్తకోట : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదని..వారి పీరియడ్ లో వారు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని..కొత్తకోట మున్సిపాలిటి మొట్టమొదటిగా కమిషనర్‌గా వచ్చి పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేసి ఆయన హయాంలోనే జాతీయస్థాయి అవార్డు లభించడం.. అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం కొత్తకోట మున్సిపాలిటీలో బదిలీపై ఖమ్మం జిల్లా వైరాకు వెళ్తున్న కొత్తకోట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ను మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి మాడ్లాడారు. ఈ కార్యక్రమానికి నూతన కమిషనర్ శ్రీనివాసులు సభాధ్యక్షత వహించారు. అనంతరం పులమాలతో శాలువాతో సన్మానించి అభినందించారు.

పాలభిషేకం..



కొత్తకోట : మండలంలోని రాణిపేట గ్రామం నుంచి రాణిపేట తండాకు బీటీరోడ్డు నిర్మాణానికి రెండుకోట్ల నలభై తొమ్మిది లక్షల నిధులు మంజూరీ చేయి ంచిన ఆలవెంకటేశ్వర్ రెడ్డి, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు తండా వాసులు పాలాభిషేకం చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ గుండ్రాతి వామన్‌గౌడ్, ఉమ్మడి జిల్లా సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, రైతు సమితి అధ్యక్షులు కొండారెడ్డి, సర్పంచుల సం ఘం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ ,మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ బాల నారా యణ, మాజీ సీడీసీ చైర్మన్ కోట్ల జగ న్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులుభాస్కర్, బాలయ్య ,మైనార్టీ మండల అధ్యక్షులు లాలు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ రెడ్డి, మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, తిరుపతియాదవ్, దేవులనాయక్ ,మధునాయక్ తండావాసులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్

ఆత్మకూర్ : కరీంనగర్ ఎంపీ బండిసంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆత్మకూర్ గాంధీ చౌక్ వద్ద బీజేపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్రమంగా బండిసంజయ్ అరెస్టు చేయడం తగదని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే శిక్షించాలన్నారు. ఈ సందర్భంగా పోలీసులు వచ్చి నాయ కులను అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్, వనపర్తి జిల్లా నాయకులు శివశంకర్, ఆనంద్ బోరెల్లి రాము ,శ్యాం కుమార్ , బాలకృష్ణ, వెంకట్, రాము ,అంజి ,కార్తీక్ మండల కార్యకర్తలు ఉన్నారు.

కండక్టర్‌కు ఘన నివాళి

వనపర్తి : వనపర్తి ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్న వీవీఎం చారికి వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ ఉద్యోగులు, కార్మికులు బుధవారం డిపో వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి డిపో మేనేజర్ పరమేశ్వరి, కండక్టర్లు డ్రైవర్లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శనివారంరంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ చారి నిమ్స్ ఆ స్పత్రిలో చికిత్స పొందుతూ బుధ వారం తుదిశ్వాస విడిచారని డిపో మేనే జర్ మహేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, ఎస్‌టీఐ అలివేలమ్మ, ఏడీసీలు కె ఎస్ శెట్టి, జి ఎం కృష్ణ, బి వి రా వు, సెక్యూరిటీ హెడ్ గార్డు శ్రీని వాస్ రెడ్డి, ఆర్టీసీ నాయకులు డి అర్. గౌడు, బీ.కే విశ్వనాథ్, చలపతి రెడ్డి, స్వామి, జి. భాస్కర్. కేఎంపీఎల్‌రమేష్, సిబ్బంది డ్రైవర్, కండక్టర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
గురువారం 6 ఏప్రిల్ 2023



యువతకు క్రికెట్ కిట్స్ పంపిణీ



కల్వకుర్తి: మండల పరిధిలోని ఎల్లికట్టలో బుధవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన క్రికెట్ కిట్స్‌ను స్థానిక యువతకు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. యువత సుంకిరెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత పాల్గొన్నారు.

విగ్రహాల ఆవిష్కరణకు భూమిపూజ

పెద్దకొత్తపల్లి : డాక్టర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరదిలోని వెన్నచర్ల గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావ్ పులే మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కోసం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ భూమీ పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు విద్యను నేర్పి నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన జ్యోతిరావు పూలే నిస్వార్థ సేవలు మరువలేనివని నేటి యువత వారి అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనలో పాలుపంచు కొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బాబుజగ్జీవరాం జయంతి నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాధాబాల స్వామి, మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.చిన్న బాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ బీరం భాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, రైతు బంధు అధ్యక్షులు రాంప్రసాద్ పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

మహమ్మదాబాద్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి బుధవారం మండల కేంద్రం లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ రాములు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు జితేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎంపిటిసి వెంకట్ రాములు, లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తిచేయాలి

- జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డా రమేష్ చంద్ర



అచ్చంపేట రూరల్ : పట్టణంలో నూతనంగా నిర్మించి అందుబాటులో ఉన్న వంద పడకల ఆస్పత్రి ని వెంటనే ప్రారంభించడానికి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ రమేష్ చంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అచ్చంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.కృష్ణతో కలిసి ఆస్పత్రిలో పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించారు. ఈ సంధ్బంగా ఆయన మా ట్లాడుతూ.. అతి త్వరలో పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటు లోకి రాబోతున్న వందపడకల ఆస్పత్రిని ప్రారంభించబోతున్న సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

పత్తి మిల్లు తనిఖీ



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

హాజీపూర్ శివారులో ఉన్న శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ పత్తి మిల్లును రాష్ట్ర మార్కెటింగ్ రీజినల్ డైరెక్టర్ పద్మహర్ష బుధవారం తనిఖీ చేశారు. పత్తి కొనుగోలులో రైతులను డబ్బులు చెల్లిం చడంలో, కొలతలు తీయడంలో పలు రకాలుగా మోసాలకు గురిచేస్తున్నట్టు నవ తెలంగాణలో కథనాలు రావడంతో స్పందించిన ఆమె పత్తిమిల్లులో ఉన్న రైతుల అభిప్రాయాలను సేకరించగా మోసాలు చేస్తున్నట్లు ఉన్నతాధికారికి మౌఖికంగా ఫిర్యాదు చేశారు. పత్తి మిల్లులో కొనుగోళ్లకు సంబంధించి క్రయ, విక్రయాలు జరిపిన కంప్యూటర్ వివరాలను పరిశీలించుటకు హార్డ్‌కాపీని కా ర్యాలయానికి తీసుకువెళ్లారు. మరోమారు రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకో వడంతోపాటు మిల్లును సీజ్ చేసి లైసెన్సులను రద్దు చేస్తామని ఆమె హెచ్చరించి, తనిఖీలు చేయాల్సిందిగా జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణిని ఆదేశించారు. ఆమెతోపాటు మార్కెటింగ్ కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

కొల్లాపూర్: మండలంలోని చింతలపల్లిగ్రామానికి చెందిన జె.కృష్ణయ్య తండ్రి షాలి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తమ పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి వివరించగా వారు స్పందించి మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ పథకం కింద రూ. 2,50,000 రూపాయల ఎల్‌వోసీ మంజూరు చేయించి కుటుంబ స భ్యులకు అందజేశారు. ఎమ్మెల్యేతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నల్లమల్ల యువకుడికి డాక్టరేట్



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణానికి చెందిన యువకుడు ఇంతియాజ్ రహీం ఉస్మాని యా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఇంతియాజ్ రహీం ఉస్మానియా యూని వర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషియాలజీ విభాగంలో డాక్టర్ భీనవేని రామ్ షెపర్డ్ నేతృత్వంలో తెలంగాణలో ముస్లిం బాలికల సామాజిక, విద్యాస్థితిగతులు సామాజిక శాస్త్ర విభాగంలో అధ్యాయనంపై తన పరిశోధనచేసి థిసిస్ సమర్పించారు. ఇందుకుగాను పీహెచ్‌డీ డాక్టరేట్ అవార్డును మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగం వారు ప్రకటించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన ఇంతియాజ్ రహీమ్‌ను మిత్రులు, బంధువులు, కుటుంబసభ్యులు, అభినందించారు.

లీకేజీల కుట్ర ముమ్మటికీ బీజేపీదే..

వెల్దండ: తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీల కుట్ర ముమ్మటికి బీజెపీ కుట్ర అని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీజేపీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక ఇంతటి నీచానికి దిగజారిందన్నారు. తెలంగాణలో మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు ఫలించకపోవడతో తెలంగాణ బిడ్డల భవిష్యత్‌ను నిరుగార్చే ప్రయత్నాలు చేసిందన్నారు. ఇలాంటి నీచమైన రాజకీయాలు చేయడం సిగ్గుచేటని రాబోయే రోజుల్లో బీజేపీని తెలంగాణ ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో చంద్ర శేఖర్, శ్రీనునాయక్, శ్రీనుయాదవ్, గణేష్ ఉన్నారు.

సమాజంలో మార్పుకోసం సమానత్వం షార్ట్ ఫిలిం

తెలకపల్లి : సమాజంలో కులమత బేధాలు లేకుండా అందరూ సమానమే అనే భావనతో అంతరాలు లేని సమాజం మార్పు కోసం , ఆపద సమయంలో వర్ణ వివక్షతలు లేకుండా రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే విధంగా సమానత్వం షార్ట్ ఫిలిం తీసినట్లు నిర్వాహకులు డాక్టర్ వైవి చలం బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని విమల్ కేర్ వెల్ క్లినిక్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ సమానత్వం షార్ట్ ఫిలిం బుధవారం రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేఖ బాలగౌడ్, ఎంపీటీసీలు, ఆర్ రమేష్, లక్ష్మమ్మ, గడ్డం మల్లికార్జున్, టీచర్ పర్వతాలు, ఉపసర్పంచ్ కృష్ణయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య పాల్గొన్నారు.

ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి స్పందన

పెద్దకొత్తపల్లి: ఏ గ్రామం వెళ్లిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి పగడాల శ్రీనివాసులు అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం మండలపరిధిలోని దేవుని తిరుమలాపూర్‌లలో పగిడాల శ్రీనివాసులు తెలుగుదేశం కార్యకర్తలతో ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామంలోని వాడ వాడల తిరుగుతూ తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరిచారు. మండల తెలుగుదేశం అధ్యక్షుడు పల్లిదండి మైబూస్, రామస్వామి, హెూటల్ సుధాకర్, ఓరుసు రామకృష్ణ, సత్యనారాయణ, నిరంజన్, కురుమయ్య, జగదీష్‌గౌడ్ పాల్గొన్నారు.

బహుజన అవార్డు గ్రహీతకు సన్మానం..

వెల్దండ: ఇటీవల బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవారత్న అవార్డు అందుకున్న మట్ట వెంకటయ్య గౌడ్‌ను మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలాలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



కందనూలు: స్వాతంత్ర సమరయోధులు సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రాం దేశానికి అందించిన ఆశయాలను కొనసాగిద్దామని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి అన్నారు. బాబు జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ, జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు జట్టి ధర్మరాజు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు జెడ్పీ చైర్మన్, కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, ఎస్పీ కె. మనోహర్, మున్సిపల్ చైర్మన్ కల్పనాభాస్కర్, కులసంఘాల నాయకులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.. బా బు జగ్జీవన్‌రాం అట్టడుగువర్గంలో జన్మించి పట్టుదల కృషితో చదువుకొని 50సంవత్సరాలపాటు మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌గా కొనసాగరని గుర్తుచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఏదైనా ఒక జాతి అభ్యున్నతికి కృషి చేయాలంటే తాను చెప్పినది అందరూ పాటించే విధంగా ముందుగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించాలన్నారు. అదేవిధంగా విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ కె. మనోహర్ మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రాం వ్యవసాయ, కార్మిక, ఐటీ, డిఫెన్స్ శాఖల్లో పనిచేసి ప్రతి శాఖలో ఒక ప్రత్యే కతను తీసుకొచ్చారని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వ హించడం అభినందనీయ మన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ బుధవారం ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రాం విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆయన ఆశ సాధనకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద బాబుజగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలె క్టర్ మోతిలాల్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి రాంలాల్, సంఘ నాయకులు వంకే శ్వరం నిరంజన్, కొత్తరాము, కొత్తపల్లి శివప్రసాద్, విశ్రాం త ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమి సెట్టి శ్రీధర్, మండల కార్య దర్శి యుగంధర్ రెడ్డి, నరసయ్య, వెంకటసెట్టి, విష్ణుమూర్తి, నాయకులు శివ, రాములు, కృష్ణ, చంద్ర య్య, డీసీసీ జనరల్ సెక్రెటరీ, అర్థంరవి, మున్సిపల్ అధ్యక్షుడు తిమ్మాజిపేట పాండు, తాడూరు మండల అధ్యక్షుడు, ఐతోల్ లక్ష్మయ్య కౌన్సిలర్లు నిజాముద్దీన్, సుల్తాన్, సురేంద్ర, వెల్డింగ్ వెంకటేష్, సుబ్బయ్య పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : బాబూ జగ్జీవన్‌రాం చేసిన సేవలు మరువలేనివనీ సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, జిలకర బాలేశ్వరయ్య, కడెం బుచ్చయ్య, రంగపూర్ వెంకటయ్య, మంద వెంకటయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశ స్వాతంత్రం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. నేటి యువత ఆ మహనీయుని అడుగుజాడలలో నడుస్తూ సామాజిక భాద్యతతో, గ్రామాల అభివృద్ధి కోసం ఉన్నత చదువులు చదువుతూ ఉన్నతమైన రంగాలలో ముందుకు నడవాలని వారు పిలుపునిచ్చారు. సౌట కాశీం, మోతే రాజు, పెంటయ్య, సాంబయ్య, గుండె మహేష్, కళ్యాణ్, శ్రీరాములు, బొల్లె నాగరాజు, రాజు, రాము, కొంకి విజయ్, కర్ణాకర్, జగదీష్ మాదిగ, గాలిగూటి సురేష్, బుద్దుల మల్లయ్య, రేవలి జగదీష్, బుద్ధుల శంకర్, బుద్ధుల పరమేష్, నిరంజన్, సౌట మహేష్, రవి, శివ పాల్గొన్నారు.

వంగూరు: మండలంలోని బుధవారం బాబుజగ్జీవన్ రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ క్యార్యక్రమంలో మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : స్వాతంత్ర సమరయోధులు సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన ఆశయాలను కొనసాగిద్దామని ఎంపీడీవో భాస్కర్, ఉపతహసిల్దార్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల చట్టాలను సంస్కరణలను తీసు కొచ్చిన గొప్పనేత అని కొనియాడారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో మరియు వివిధ గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఉపతాసిల్దార్ లక్ష్మణ్‌తోపాటు ఎంపీటీసీ లక్ష్మమ్మ, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎం యాదవ్, ఉప సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ బాల గౌడ్, వార్డు సభ్యులు రామకృష్ణ, బాబు జగ్జీవన్ రావ్ కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎత్తపు రవి, ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పరమేష్, బీసీ సెల్ అధ్యక్షులు నరసింహ, వీహెచ్పీ అధ్యక్షులు కిషోర్, ఉమాపతి, ప్రకాష్, కొమ్ము ఆనంద్, సీనియర్ నాయకులు సురేష్, శివశంకర్, మల్లేష్ బాబు, శ్రీహరి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హనుమంతు ఆయన చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల చట్టాలను సంస్కరణలను తీసుకొచ్చిన గొప్పనేత అని కొనియాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు గోపాల్, ఏదుల నరసింహ, కొట్టే బాల స్వామి, శివయ్య గోవిందరావు, బాలకిష్టమ్మ, బాలనాగమ్మ, లక్ష్మి, పార్వతమ్మ పాల్గొన్నారు.

తిమ్మాజీపేట : బాబు జగ్జీవన్ రాం జయంతిని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని హిడెన్ ఆఫ్‌గార్డెన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాబుజగ్జీవన్‌రాం చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, విండో ఉపాధ్యక్షుడు రాందేవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ : నియోజకవర్గ కేంద్రంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు, వివిధ పార్టీల నాయకులు వేరు వేరు సమయాలలో ఆయన గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్యాక్రమంలో టీపీసీసీరాష్ట్ర ఆర్గానిజింగ్ సెక్రటరీ రంగినేని జగదీశ్వర్, జిల్లా ఓబీసీసెల్ అధ్యక్షుడు రాముయాదవ్, కొల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామ్‌నాయుడు, ఆయా పార్టీల నాయకులు ఉన్నారు.

వెల్దండ: మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం మాదిగల ఐక్య వేదిక అధ్యక్షులు మీసాల అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య వేదిక నాయకులు తాండ్ర జంగయ్య, కొయ్యల పుల్లయ్య, తక్కళ్లపల్లి శేఖర్, తలారి జంగయ్య, కొప్పు అంజయ్య, పకాడి జగదీశ్వర్, పోలే అశోక్, శశి, దొబ్బల భాస్కర్, దాసరి రామ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

బాబు జగ్జీవన్‌రాం జయంతిని పట్టణంలో వివిధ పార్టీల నాయ కులు ప్రజాసంఘాల నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని టీఎస్‌యూటీఎఫ్ భవన్లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రాం చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశురాములు, సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట బీసీ సష్టె సాధన కమిటీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావ్ జయంతిని జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, రాజేందర్ జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తిమ్మాజీపేటలో..



పెంట్లవెల్లిలో..



అచ్చంపేట రూరల్‌లో..



వెల్దండలో..



తెల్కపల్లిలో..



తిమ్మాజీపేటలో..

బీజేపీ విధివిధానాలను ఖండించిన పేట ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ అనుసరిస్తున్న విధివిధానాలను ఖండించారు. రెడ్ హ్యాండ్ గా పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థుల జీవితాలను నాశనం చేసే ఆలోచనలో బీజేపీ నాయకులు ఉన్నారు అన్న దానికి ఇదే పేపర్ లీకేజీ నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు అలజడి సృష్టించాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆలోచన వ్యవహారం చూస్తుంటే సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. గ్రూప్స్ కోసం సిద్ధ మవుతున్న విద్యార్థుల జీవితాలను నాశనం చేసే పనిలో ఉన్నారని విమర్శిం చారు. సిగ్గు లేకుండా బీజేపీ కార్యకర్తలు రోడ్లపైకి ఏ మొహం పెట్టుకొని ఆందో ళన చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు తలుచుకుంటే బీజేపీ నాయకులు రోడ్డుపైకి రావడానికి దమ్ము సరిపోదని ఎమ్మెల్యే అన్నారు. బండి సంజయ్ చీఫ్ కాదని చీప్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అంజలి రాములుముదిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డ్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వసతితోపాటు ఉచిత విద్యా బోధన

-జిల్లా అధ్యక్షుడు మిడిదొడ్డి శివశంకర్



అచ్చంపేట రూరల్: ఆర్థిక సోమత లేని ఆదివాసిల పిల్లలు చదువుకోలేని వారు, బడికి వెళ్లలేని వారి కోసం శ్రీ సరస్వతీ విద్యాపీఠం వారి సహకారంతో ఏకల్ విద్యాలయ కేంద్రాలు ఏర్పాటుచేసి వారికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామని వనవాసీ సేవా ప్రకల్ప జిల్లా అధ్యక్షుడు మిడిదొడ్డి శివశంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని వనవాసీ సేవా ప్రకల్ప బాలుర వసతి గృహంలో వికా స్‌యోజన ప్రశిక్షక్ వర్గలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ఆదివాసిల వి ద్యార్థులకు, పిల్లలు, చదువుకోలేని వారు, బడికి వెళ్లలేని వారికోసం శ్రీ సరస్వతీ విద్యాపీఠం వారి సహ కారంతో ఏకల్ విద్యాలయ కేంద్రాలు ఏర్పాటుచేసి వారికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తు న్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సంస్కారం విలువలతో కూడిన చదువు అందించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంధం బాల్ నారాయణ, మిర్యాల సధాకరయ్య, కట్టా శ్రీనువాసులురెడ్డి, బాలరాజు, పాండురంగం, మాధవి, ఇందిరమ్మ కేతేపల్లి వెంకటేష్, ఉపా ధ్యాయులు క్రాంతి కుమార్, ఉదయ కుమారి పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం

అచ్చంపేట రూరల్ : కేవలం నాయకులతో దిగిన ఫొటోల ఆధారంగా తెలంగాణ బీజేపీ చీఫ్, పార్లమెంటు సభ్యులు బండిసంజయ్‌ని అరెస్టు చేయడం అప్రజా స్వామికమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవుని సతీష్ మాదిగ అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బీజేపీ శ్రేణులు, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి బాబుజగ్జీవన్‌రాం జయంతిని నిర్వహించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన తెలు పుతున్న సతీష్ మాదిగను పోలీసులు అరెస్టుచేసి స్టేషనకు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు మంగ్యానాయక్, ము క్తాల రేనయ్య, మహిళా మోర్చా నాయకురాలు బల్మూరు జానకి, తేజస్విని తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఊర్కొండ: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ అంజనేయులు(38) పాము కాటుకు గురై బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చర్లకోల లక్ష్మారెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5వేలు మరియు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి 5వేలు మొత్తం రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంపీటీసీ కలిమిచెర్ల గోపాల్, నాయకులు హరీష్, దుర్గం అంజనేయులు, గోవిందు, వెంకటేష్, అంజనేయులు పాల్గొన్నారు.

కళావేదిక ఆధ్వర్యంలో ..
ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు

కందనూలు: ప్రపంచ సాహితీ, కళాచరిత్రలో తొలివరల్డ్ రికార్డ్‌గా ఏప్రిల్ 9,10 తేదీలలో తిరుపతి లోని మహతి ఆడిటోరియంలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ కళా వేదిక జాతీయ సహాయకార్యదర్శి ఫిజిక్స్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన పోస్టర్, ఆహ్వాన పత్రికను జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారికృష్ణారెడ్డి, శ్రీ కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి ఫిజిక్స్ అరుణ్ కుమార్, ప్రముఖ కవి వహీద్ ఖాన్, గౌస్ పాష, ప్రతాప్, కౌటిళ్యా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా డీఎన్ఆర్..

ఊరుకొండ : మృతుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటూ.. బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయుతనిస్తున్న మాధారం సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి(డీఎన్ ఆర్) అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగారెడ్డి అన్నారు. మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ ఆంజనేయులు(37) పాము కాటుకు గురై మృతి చెందాడు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని ద్యాప నిఖిల్ రెడ్డికి తెలియజేయడంతో తక్షణమే స్పందించిన నిఖిల్ రెడ్డి డీఎన్ఆర్ యువసేన పేరిట 5వేల తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్ర మం లో అనిల్, ఆంజనే యులు, పవన్ కుమార్, శివానంద్, బంగారు, శ్రీకాంత్, తది తరులు పాల్గొన్నారు.



సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా వార్ల వెంకటయ్య



కందనూలు: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సింగిల్ విండోమినీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. నాగర్‌కర్నూల్ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కార్యదర్శిగా తాడూరు మండలం గుంతకూరు గ్రామానికి చెందిన సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు వార్ల వెంకటయ్యను సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నికై య్యారు. నియోజకవర్గ పార్టీ కార్యదర్శిగా వార్ల వెంకటయ్య ఎన్నికైన తర్వాత మాట్లాడుతూ.. నియోజకవర్గ మొత్తం ఐదు మండలాలలో సీపీఐ పార్టీని బలోపేతం చేయడానికి పనిచేస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు హెచ్ ఆనంద్, వార్లవెంకటయ్య, కే. కేశవులుగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఈ చంద్రమౌళి సీపీఐ జిల్లా కౌన్సిల్‌మెంబర్స్, బాలమురళికృష్ణ, సూర్య, శంకర్‌గౌడ్, కృష్ణాజి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మారేడు శివశంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య, రవీందర్, కుతుబుద్దీన్, ఎండీ కాజా, నాయకులు బాలస్వామి, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

వెల్దండ: ఈ నెల 9న మండల పరిధిలోని చెన్నారెడ్డి, లక్ష్మారెడ్డి గార్డెన్‌లలో నిర్వహించే బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోపాల్ నాయక్ పిలుపు నిచ్చారు. బుధవారం నారాయణపూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నాయకత్వంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావే శంలో బీఆర్ఎస్ నాయకులు లాలయ్య, రవినాయక్ పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

అచ్చంపేట: భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్ మాట్లాడారు..పేపర్ల లీకేజీ కచ్చితంగా బీజేపీ కుట్రని, బీజేపీ అనేక కుట్రలకు పాల్పడుతుందన్నారు. విద్యార్థుల భవి ష్యత్‌లో ఆటలాడుకుంటున్న బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల చదువులపై రాజకీయం చేయడం ఏమి టని ఆగ్రహంవ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పులిజాల రమేష్, నాయకులు వెంకటేష్, ప్రతాపరెడ్డి, శంకర్‌మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతికి బందోబస్తు : ఎస్పీ

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లావ్యాప్తంగా హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో వివిధ ప్రాంతాలలో మొత్తం 71 చోట్ల శోభా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే పుకార్లను నమ్మకూడదని, రూమర్లు సర్క్యులేట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.



యువక మండలి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మరికల్ : మండల కేంద్రంలో యువక మండలి ఆధ్వర్యంలో యువక మండలి అధ్యక్షులు రవికిరణ్, చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉండేటట్లు తెలంగాణ చౌరస్తా గ్రంథాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. అందు బాటులో ప్రజలు చలివేంద్ర కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అత్యవసర పనులకు ఇళ్ల నుంచి బయటికి రావాలని తల్లిదండ్రులు పిల్లలను బయటికి చూసుకోవాలని, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గోవర్ధన్, యువక మండలి ప్రధాన కార్యదర్శి కే రాఘవేందర్, కుసూరు రవి, గ్రంథాలయ మల్లు, మల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రాజేష్, సుధాకర్ గౌడ్, కాను గంటి నారాయణ, యువ కమండలి కార్యవర్గ సభ్యులు , గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, తదితరులు చలివేంద్ర కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శనీయం : జెడ్పీ చైర్‌పర్సన్

- నారాయణపేట, గద్వాల జిల్లాల్లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



మక్తల్లో..



నారాయణపేటటౌన్లో..



నర్వలో..



ఊట్కూర్లో..



అలంపూర్లో..

నారాయణపేట టౌన్ : అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని జెడ్పీ చైర్‌పర్సన్ కే.వనజ ఆంజనేయులుగౌడ్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి హాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయమని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల సాధన కోసం పాటుపడాలని అన్నారు. ప్రతి పాఠశాలకు ఏప్రిల్ 14న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జీవితచరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని అందజేయనున్నట్లు పేర్కొ అన్నారు.ఈ సందర్భంగా కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ప్రోత్సా హక బహుమతిని స్థానిక శాసనసభ్యులు ఎస్. రాజేందర్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హరనాథ్ రెడ్డి, డీఎస్సీ డీవో కన్యాకుమారి,ఉద్యానవన శాఖఅధికారి వెంకటేశ్వరరావు, అధికా రులు, కలెక్టరేట్ సిబ్బంది, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా "సమత దివాస్"

మక్తల్ : డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నారాయణపేట క్రాస్ వద్ద బాబుజగ్జీవన్ చౌరస్తాలో "సమతా దివాస్" ను డాక్టర్ బాబు జగ్జీవన్ సంఘం, డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పోస్టునర్సిములు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప మహనీయుడని అన్నారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ బాబు జగ్జీవన్ ఆలోచనలు ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసా గుతున్నదన్నారు. అఖిలభారతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బాబు జగ్జీవన్ రామ్ సేవలు విశేషంగా అందించా రని, మహనీయుల అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ ప్రయాణిస్తుందని అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆసి రెడ్డి మాట్లాడుతూ త్వరలో విగ్రహావిష్కరణకు తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కులనిర్మూలన పోరాట సమితి జిల్లా కన్వీనర్ చంద్ర శేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం ప్రధాన కార్యదర్శి డీజీ నరసింహులు ,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు జుట్ల ఆనంద్, కర్రెమ్ కుర్మయ్య, అచ్చప్ప, సహాయ కార్యదర్శులు సదిరేవల్లి దినేష్, కోశాధికారి విభీషణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి ,బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రామలింగం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు,కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కన్వీనర్ డీ చంద్రశేఖర్, జిల్లా నాయకులు విజయకుమార్, ఉపాధ్యాయులు విదుర్ కుమార్, ప్రహ్లాద్, రవికుమార్, అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు గోలపల్లి పోస్ట్ నారాయణ గారు, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు మాదిగ , బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు జుట్ల సాగర్ , బందారి శేఖర్ , అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు జుట్ల రమేష్, చెన్నకేశవులు, జుట్ల నాని, తదితరులు పాల్గొన్నారు.

నర్వ : భారత దేశ సమతావా ది జగ్జీవన్ రాం అని,వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎం.శంకర్ అన్నారు. నర్వ మండ లంలోని రాయికోడ్ గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ జయంతి కార్యక్రమానికి సావిత్రిబాయి పూలే, జ్యోతి రావు పూలే కమిటీ సభ్యులు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,గ్రామస్తులు, యువ కులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి ఆశయ సాధనకై నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు మ్యాతరి గోపాల్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పీ. రవి కుమార్, ఉప్పరి రవి యువకులు కే లక్ష్మణ్, మెకానిక్ కురుమూర్తి,నౌసు ఆనంద్,హన్మంతు,కే రాము,అజయ్,కే అశోక్, చింటు, అనిల్, మధు పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఉట్కూర్ లోని చెక్ పోస్ట్ దగ్గర బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు , బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త కు ఘన నివాళి

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ సర్కిల్ లోని మాజీ ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య.. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.. మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ లు ఆయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జంబు రామన్ గౌడ్. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్.. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామేశ్వరమ్మ కురుమన్న, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు..

గట్టు : మండల పరిషత్ కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఎంపీపీ విజయ్ కుమార్ అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయనతో పాటు ఎంపీపీ ఎంపీడీవో చెన్నయ్య రాయపురం ఎంపీ టీసీ రంగస్వామి టిఆర్ఎస్ నాయకులు ఎస్ రాము హనుమంతు గువ్వల నరసింహులు సింగర్ విండో డైరెక్టర్ తిమ్మప్ప కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

అయిజ :

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని అయిజ పట్టణంలోని ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమ సమాజం కోసం తన జీవితాన్ని అర్పించి పీడిత ప్రజల కోసం త్యాగం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఓ బీసీ కార్యదర్శి మాస్టర్ షేక్షావలి ఆచారి, పట్టణ కౌన్సిలర్ గిత్తల దేవరాజు , నాయకులు హనుమన్న, సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు సులోచనమ్మ ,మద్దిలేటి , మైనర్ బాబు, దేవేందర్ , ముఖ్యరన్న, లెనిన్ బాబు ,మధు, మహేష్ పాల్గొన్నారు.

ఉండవెల్లి/మానవపాడు : ఉండవెల్లి, మానవపాడు మండలాల్లో బాబు జగ్జీవన్‌రాం జయంతిని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు ఎంపీపీ అశోక్ రెడ్డి మండల స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్రతితులు పాల్గొన్నారు.

అలంపూర్ : సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రాం అని పలువురు నాయకులు అన్నారు. సామాజిక సేవా సమితి (ఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక సేవా సమితి సభ్యులు రాజు, జాన్సన్, మహబూబ్ సాబ్, వెంకటరామయ్య శెట్టి, శ్రీనివాసులు, నరసింహ, వెంకటస్వామి, నాగరాజు, అయ్యప్ప పాల్గొన్నారు.

తంతంతంతంతంతంతంత **ధన్వాడ :** మండలంలో భారత ఉప ప్రధాని సామాజిక విప్లవకారుడు బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆయన ఉప ప్రధానిగా ఉన్నప్పుడు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల కోసం వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



గట్టులో..



దన్వాడలో..



అయిజలో..

సీఎం సహాయనిధి చెక్కులందజేత



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల లోని పర్యటన భాగంగా మండలంలోని వివిధ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను గ ద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రేవతి కు (చి కిత్స) నిమిత్తం రూ. 60000లు. మల్లికార్జున్ రూ.24000లు మాస్టర్ ఆనంద్ కు మార్ రూ. 16000లు. శ్రీనివాసులు రూ.16,000లు చెక్కులను అంద జేశారు.రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథా లయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ నజూమున్నీసా బేగం వైస్ ఎంపీపి సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, రైతు బంధుసమితి అధ్యక్షుడుఈశ్వరయ్య , మహిళా అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

12 రకాల నిత్యావసర సరుకులు అందించాలి

ఊట్కూర్ : రేషన్ షాప్‌ల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో పీవై ఎల్ ఆధ్వర్యంలో రేషన్ షాప్ ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని కోరుతూ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్ షాపుల ద్వారా 12 రకాల సరుకులు సరఫరా అయ్యేదని పేర్కొన్నారు ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు రేషన్ షాప్‌ల ద్వారా సరుకులు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ నాయకులు రవి ,శివ, అశోక్ , కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఆర్థికసాయం

నర్వ : మహనీయుల విగ్రహాలను ఏర్పాటుచేసుకోవటం ఎంతో అభినందనీయమని స్ఫూర్తి వొకేషనల్ జూనియర్ కాలేజీ అధినేత మక్తల్ నివాసి జట్ల సుదర్శన్ అన్నారు. వారి ఆలోచన విధానాలను అనుసరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత కృషి చేస్తూ పనులు చేయడం గొప్ప సంకల్పం అని సూచించారు. బుధవారం మహబూబ్ నగర్ లోని ఆయన నివాసం లో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమవంతుగా విరాళాన్ని అందించాలని కోరడంతో తక్షణమే స్పందించి రూ.10 వేల సహాయాన్ని అందజేశారు. రాయికోడ్ గ్రామస్తులు సయ్యద్ పాషా తనవంతు సహకారం గా సౌండ్ సిస్టం,స్టేజి మెటీరియల్ ను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులు కాలేజీ అధినేత కు,సౌండ్ సిస్టం అందజేసిన పాషా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ కమిటీ సభ్యులు పి.రవి కుమార్, జీ.ఆంజనేయులు, ఉప్పరి రవి కుమార్, మల్లన్ కోటి శంకర్, మ్యాతారి గోపాల్, కందుకూరి శ్రీనివాసులు, కందుకూరి రాము,కందుకూరి అశోక్, బ్యాగరీ శివ శంకర్ కందుకూరి చింటు, టీ రమేష్ ,ఎం. అనీల్ కుమార్ పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం రావాలి

- గద్వాల్ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షులు రాజు

గట్టు : మండలంలోని తప్ప గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షుడు బల్గేర రాజు ఆయన గ్రామంలోని పర్యటించారు. యువకులతో సమావేశం ఏర్పాటు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏనుగు గుర్తుపై ఓటువేయాలని రాబోయే రోజుల్లో మీ అందరి సహకారంతో బహుజన రాజ్యాధికారం తప్పకుండా సాధిస్తామని సమావేశంలో మాట్లాడారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీల,అగ్రకుల పేదల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఒకే ఒక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనన్నారు.కార్యక్రమంలోని బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

ఊర కుక్కల తరలింపు



అయిజ : అయిజ మున్సిపాలిటీలో బుధవారం దుర్గనగర్ కుక్కల తరలింపు చేపట్టారు. అ వార్డు కౌన్సిలర్. అనితనాగిరెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ చిన్న దేవన్న, పర్యవేక్షణలో ప్రతి వార్డులో ఉన్న వీధి కుక్కలను పట్టుకొని అడవి ప్రాంతాలకు తరలిస్తామని చైర్మన్ చిన్న దేవన్న తెలిపారు. ఈ మధ్యకాలంలో కుక్క కాటుకు గురైన కేసులు ఎక్కువైతున్నందున ఖమ్మం నుంచి డాగ్ టీం సభ్యులను పిలిపించి పట్టణంలో చిన్నారులు వాహనదారులు పాదాచారులను పాలకులు అధికారులు దృష్టిలో ఉంచుకొని కుక్కల బెడద అధికంగా ఉండడంతో కుక్కలను పట్టి వాహనాల్లో అడవి ప్రాంతాలకు తరలించేందుకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ రాజేష్ , సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ ,జూనియర్ అసిస్టెంట్ విజయ్ ,మునిసిపల్ సిబ్బంది అజ్మీర్ ఖాజా, నరేష్, ఆడివన్న,మహేంద్ర నాథ్, నాగరాజు, ఆంజనేయులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి ఆత్మగౌరవ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేద్దాం

– గోంగళ్ల రంజిత్ కుమార్

నడిగడ్డ: హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మార్చి 17న గట్టు మండలం బోయలగూడెం లో ప్రారంభమైన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర 21 రోజులపాటు 114 గ్రామాల మీదుగా సాగినటువంటి యాత్ర రేపు గద్వాల పట్టణంలో ముగుస్తున్నదని ఈ సందర్భంగా పట్టణంలో పాత బస్టాండ్ నందు ముగింపు సభ ఉంటుందని ఇట్టి సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఆత్మగౌరవ పాదయాత్ర 20వ రోజు బిజ్జారం నుంచి దౌదర్పల్లి దౌల్ సాబ్ దర్గా వరకు సాగిన తదనంతరం విలేకరుల సమావేశంలో రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డలో విద్య, వైద్యం అభివృద్ధి,సంక్షేమం అందక పేద వర్గాలకు ఆత్మగౌరవం లేక దశాబ్దాలుగా కుటుంబ పాలనలో వెనుకబాటు తనని గురయ్యారని అందుకే పేద వర్గాలను అట్టడుగు వర్గాలను సంఘటితం చేసి చైతన్యం చేసి రాబోయే రోజుల్లో ఓటు అనే ఆయుధంతో కుటుంబ పాలనను గద్దె దించాలని అన్నారు. ఇట్టి ముగింపు సభకు సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ , కో కన్వీనర్ డాక్టర్ సంఘం రెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న జిల్లా నాయకులు రంగస్వామి, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు నాయుడు,ఉపాధ్యక్షుడు నజూముల్లా,ప్రేమ్ రాజ్ కార్యదర్శి తిమ్మప్ప,గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు ఉపాధ్యక్షులు మునెప్ప,ఆంజనేయులు కార్యదర్శి రాము పాల్గొన్నారు.

నేటి శోభాయాత్రను జయప్రదం చేయండి

మరికల్ : మరికల్ మండల యువజన సంఘంల నాయకులు... బుధవార మరికల్ మండల కేంద్రంలో వీర హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే హనుమాన్ శోభాయాత్రలనే ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు మరికల్ పట్టణ యువజన సంఘాల నాయకులు పీ.రవికుమార్, హరీష్ కుమార్, ఎం వేణు, కృష్ణ చైతన్య, రాజేష్ లు , రాజు, మండల యువజన సంఘం సభ్యులు తెలిపారు. ఈ శోభయాత్రను మరికల్ మండల కేంద్రంలో విజయవంతం చేయాలని ప్రజలను వారు కోరారు. ఈ యాత్ర నేడు సాయంత్రం నాలుగు గంటలకు రాయిచూర్ రోడ్డు కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి ప్రారంభమ వుతుందని యువజన సంఘం సభ్యులు తెలిపారు ఈ కార్యక్ర మానికి గ్రామ యువకులు, పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రాస్తారోకో..

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం మరికల్ మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గొటూరు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ అక్రమ అరెస్టును ఖండిస్తూ , వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు పెద్ద ఎత్తున కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, ఎస్సీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారా కొండయ్య , మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ , మండల %దీజేపీ% అధ్యక్షులు నరేష్ కుమార్ గౌడ్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు ఓం ప్రకాష్, మల్లేష్, జానకిరామ్ నరేష్ కుమార్ రెడ్డి , నర్సిరెడ్డి , బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ ఎదుగదలను .. జీర్ణించుకోలేకే బండి సంజయ్ అరెస్ట్

- బీజేపీ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు ఆర్కే కుశ

ధరూర్ : గద్వాల బండి సంజయ్ అరెస్ట్ ను బీజేపీ గద్వాల జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు ఆర్కే కుశ ఖండించారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకే బండి సంజయ్ ను అరెస్ట్ చేశారని కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్, ఢిల్లీ లిక్కర్ కేసులో కూతరు కవిత ఈడీ విచారణ తదితర విషయాలతో కేసీఆర్ ఫ్రస్టేషన్ లోకి వెళ్లిపోయారని, అందుకే ఇష్టమొచ్చినట్ల ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.అరెస్టులకు బీజేపీ నాయకులు భయపడరని, భవిష్యత్‌లో మరింత దూకుడగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. బండి సంజయ్ ను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

సీపీఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం: కలెక్టర్ కోయ శ్రీ హర్ష



దన్వాడ : మారిన జీవన విధానం, పెరిగిన ఒత్తిడితో ఈ మధ్య కార్డియాక్ అరెస్ట్ వల్ల నిమిషాల వ్యవధిలో ప్రాణాలి కోల్పోతున్నారని తెలిపారు. ఇలాంటి కార్డియాక్ అరెస్ట్ సమస్య ఉత్పన్నం అయినప్పుడు ఆ వ్యక్తికి సీ.పీ.ఆర్ చికిత్స చేస్తే ఆరోగ్యం కాపాడవచ్చన్నారు. అందుకే సీపీఆర్ చికిత్స పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అన్నారు. అందుకే అవగాహన కల్పించే కార్యక్ర మంలో భా గంగా కొంతమంది వైద్య సిబ్బందికి కలెక్టరేట్ సమా వేశ మందిరంలో బుధ వారం శిక్షణ ఇప్పించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంను కలెక్టర్ కోయ శ్రీ హర్ష జెడ్పి చైర్మన్ వనజమ్మ మరియు స్థానిక శాసన సభ్యులు యస్ రాజేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. హాజరైన అధికారులు, వైద్యులు, పో లీస్, ఆశవర్కర్లకు, మరియు ఆర్టీసీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు , సిబ్బందికి సీపీఆర్ చేసే విధానాన్ని కలెక్టర్ సారథ్యంలో వైద్యులు చేసి చూపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మారిన ఆహార అలవాట్లు, జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకోవడంతో వయసుతో సంబంధం లేకుండా పెరిగినప్రధానంగా, చిన్నా పెద్ద తేడా లేకుండా గుండె సమస్యతో ఉన్నట్టుండి కుప్పకూలి పోతున్నారన్నారు. అలాంటి సమయంలో వారిని కాపా డేందుకు ఒకే ఒక్క పరిష్కారం సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ఎంతో ప్రయో జనకరం అని, ఈ పద్ధతిని అనుసరించి గుండె లయను సాధారణ స్థాయికి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఛాతి ఎడమ భాగంపై చేతులతో ఒత్తిడి పెంచి కృత్రిమ శ్వాస అందించడం ద్వారా ప్రాణం పోసే అవకాశం ఉండడంతో ఈ విధానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకోసం జిల్లాలో విడతల వారీగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో అత్యవసర విభాగాలైన మెడికల్, పోలీస్, మున్సిపల్, శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి, ఆ తర్వాత విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఉరుకులు, పరుగుల జీవనం.. మారుతున్న ఆహారం, పరిస్థితుల కారణంగా అనేక మంది గుండెపోటుకు గురవు తున్నారని, వయస్సుతో సంబంధం లేకుండా సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు గురై ఉన్నచోటే కుప్పకూలి పోతున్నారని, ఇలాంటి పరిస్థితిలో వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. అనం తరం ట్రెనింగ్ తీసుకున్న వారికి సర్టిఫికేట్ లను అంద జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యన్ వెంక టేశ్వర్లు, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాం మనోహర్ రావు, మున్సిపల్ చైర్మన్ గాంధే అన సూయ చంద్రకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయన్ భట్టాడ్, జడ్పీటీసీ అంజలి రాములు, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

